# భయం! భయం!!

గుండెలు అదిరేలా శబ్దం!!!...... రాజారావు హడావుడిగా బయటకు వచ్చి అటూ ఇటూ చూశాడు, ఎవ్వరూ కనిపించలేదతనికి. రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. భయంతో కంపించిపోయాడు. పక్కింట్లోంచి ఎవరో ముసుగు ధరించిన ముగ్గురు వ్యక్తులు అక్కడున్న జీపులో తమతో పాటు ఏదో తీసుకుపోయారు. పక్కింట్లో ఏం జరిగిందో తెలుసుకోవాలన్న కుతూహలంతో అతను ధైర్యాన్ని కూడగట్టుకుని ఆ ఇంటివైపు నడిచాడు. ఆ ఇంటి తలుపులన్నీ తెరిచి ఉన్నాయి. అతను ఊహించినట్టు ఇంట్లోని వస్తువులన్నీ చెల్లాచెదురుగా లేవు. వస్తువులన్నీ శుభ్రంగా సర్దినట్లున్నాయి. ఇంట్లోని గదులన్నీ తిరిగి చూశాడు. అయినా ఇంట్లో ఎవ్వరూ కనిపించలేదతనికి. మేడపైకి చూశాడు. ఏమీ కనిపించలేదు. అయినా మేడపైకి వెళ్ళి చూడాలన్న ఆత్రుతతో మెట్ల వైపు నడిచాడు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతున్నకొద్దీ వంటినిండా చెమటలు పట్టేశాయి. చేతి రుమాలుతో ముఖాన్ని తుడుచుకొంటూ పైకి వచ్చేశాడు. పైన గదులన్నీ వెతికాడు కానీ ఏమీ కనిపించలేదతనికి. బాత్రూంలో నీళ్ళ చప్పుడు రావడంతో బాత్రూంలోకి వెళ్ళి చూశాడు. అక్కడ వాష్ బేసిన్ లో పంపు విప్పిన కారణంగా నీళ్ళు కారిపోతూ ఉన్నవి.

కిటికీ వైపు చూశాడు. అక్కడ రక్తం మరకలు కనిపించాయి. ఆతృతతో కిటికి తలుపులు తెరచి క్రిందికి చూశాడు. కానీ ఏమీ కనిపించలేదతనికి. అంత అయోమయంగా ఉందతనికి. ఏమిచేయాలో తోచడం లేదు. ఫోన్ మ్రోగింది– వెంటనే వెళ్ళి ఫోను అందుకున్నాడు!? బాస్ అయిదుగుర్ని చంపేశాం, శవాలని గండిపేటలో వెయ్యమంటారా బాస్ మమ్మల్ని ఎవ్వడో వెంటాడుతున్నట్టు అనుమానంగా ఉంది. వాడ్ని చంపేయమంటారా చెప్పండి బాస్'' అవతలి వైపు మాటలు విని రాజారావ్‌కి గుండె ఆగిపోయినట్టుంది. అతనికి ఆ భయంకర గొంతుకి తొణికి, తొట్రుపడుతూ ''ఎవరు మీరు ఎవరు మీరు'' అని గొణిగాడు. కాళ్ళు వణుకుతున్నాయి. ''ఒరేయ్ ఎవ్వరా నువ్వు మా మాటలన్నీ విన్నావు'' నిన్ను బ్రతకనివ్వం. గబుక్కున ఫోను పెట్టేసి అక్కడి నుండి వెంటనే కదలి తన ఇంట్లోకి వచ్చి మేడపై నుండి భయంతో ఆ ఇంటివైపే చూస్తూ నిలబడిపోయాడు. ముసుగు ధరించిన ముగ్గురు వ్యక్తులు మళ్ళీ ఆ ఇంట్లోకి వెళ్ళిపోయారు. రాజారావు వాళ్ళనే గమనిస్తూ నిలబడిపోయాడు. పూజ ముగించుకొని భర్తకోసం ప్రసాదం ఇవ్వడానికి వచ్చిన రాజారావు భార్య జానకి భర్త పరిస్థితి చూసి ఆశ్చర్యపోయి ''ఏం జరిగిందండీ ఇలా అయిపోయారు? ఆ చెమటలు ఏంటి? ఆ కంగారు ఏంటి?. అంది.''

''ఏం లేదు జానకి ఏం లేదు. అయాం ఓ.కె. జానకి'' కంగారులో తడబడుతూ అన్నాడు రాజారావ్.

''లేదండి ఏదో దాస్తున్నారు. మీరు చెప్పండి ప్లీజ్'' అంటూ అడిగింది.

''జానకి నన్ను విసిగించకు ప్లీజ్'' అంటూ తన బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

జానకి పూజ గదిలోంచి తెచ్చిన ప్రసాదాన్ని భర్తకు అందిస్తూ మళ్ళీ అదే ప్రశ్న అడిగింది. జానకి కాని రాజారావ్‌లో ఏమాత్రం మార్పు లేదు.

జానకికి ఇంకా ఆశ్చర్యం వేసింది అతని ధోరణి చూస్తుంటే.

రాజారావ్ సిగరెట్ ముట్టించాడు. మళ్ళీ కిటికీ వద్దకు వచ్చి ఆ ఇంటివైపే చూస్తూ నిలబడ్డాడు. అంతలోనే ఆ ఇంట్లోని లైట్లు ఆరిపోయాయి. రాజారావ్ సిగరెట్ పారేసి ఆ ఇంటినే ఫాలో చేయాలని బయలు దేరేలోపలే తన భార్య స్థాపించిన అనాధాశ్రమం సభ్యులు వచ్చారు.''

''అనాధాశ్రమంలో ఉన్న వారి కష్టసుఖాలను పంచుకునే మీ విశాలహృదయాన్ని చూసి ప్రభుత్వం వారు మీకు ''డాక్టరేట్'' బిరుదును ప్రకటించడం మీ ఆశ్రమ సభ్యులుగా ఉన్న మాకు ఎంతో ఆనందంగా ఉంది. అందుకే శుభాకాంక్షలు మీకు తెలుపడానికి వచ్చాం'' అంటూ పూల గుచ్ఛాన్ని అందించారు. జానకి వాళ్ళకు టీ, బిస్కెట్స్ అందజేసి వాళ్ళతో ఏదో ముచ్చటిస్తూ అందరూ సరదాగా నవ్వుతూ– అనాధాశ్రమం ఇంకా అభివృద్ధి చేసే బృహత్ కార్యక్రమాల కోసం చర్చించుకుంటున్నారు. అక్కడే ఉన్న రాజారావ్ మనసు మాత్రం ఆ ఇంటి వైపు, లైట్లు ఆరిపోయిన తీరు తన మనస్సులో మెదులుతున్నావి. ఇక్కడి నుండి లేచి పోదామంటే సంస్కారం అనిపించుకోదు. శరీరం ఇక్కడ ఉన్నా మనస్సు మాత్రం ఆ ఇంటివైపే ఉన్నది.

'రాజారావ్ గారు మీ యొక్క అమూల్యమైన సమయాన్ని మీకు మీ సంస్థకు వినియోగించే మా సంస్థ అభివృద్ధి కొరకు ఆర్థికంగా సహాయపడుతున్నందుకు మీకు మేం చాలా ఋణపడి యున్నాము.' ఆ సభ్యుల్లో ఒకరు కృతజ్ఞతా భావంతో చెప్పారు. కాని రాజారావ్ మనస్సులో మనస్సు లేదు. అతనికి తెలియరాని భయం ఏదో అతన్ని వెంటాడుతోంది. అందరు వెళ్ళిపోయారు జానకి తలుపులన్నీ వేసి భోజనం నడ్డించింది. కాని రాజారావ్ ఆకలిగా లేదని చెప్పి తన బెడ్ రూమ్‌లోకి వెళ్ళి పడుకున్నాడు.

ఎవరో తలుపు కొడుతున్న చప్పుడు వినగానే రాజారావ్ గుండె ''లబ్ డబ్''మని వేగంగా కొట్టుకుంటుంది. ఫోనులో నిన్ను చంపుదామని బెదిరిం

రాజారావ్ భార్య జానకి కాఫీ అందిస్తూ ''ఏమండీ! ఇది విన్నారా నిన్న సాయంత్రం పక్కింట్లో ఏదో హత్య జరిగిందని ఈ వాడంతా చెప్పుకుంటున్నారు. ఈ హత్య ఆ ఇంట్లో పనిచేసే భీమయ్య చేశాడని పోలీసులు అరెస్టు చేశారు. పాపం భీమయ్య అలాంటి వ్యక్తికాదని నా నమ్మకం'' అతన్ని తలుచుకుంటే జాలిగా ఉంది.

''అవును భీమయ్య అలాంటి వాడు కాదు. అయినా ఈ రోజుల్లో ఎవర్నీ నమ్మకూడదు జానకి. ఈ హత్యలు వాడే చేసి ఉండొచ్చు'' కాఫీ త్రాగేసి కప్పును క్రింద పెడుతూ చెప్పాడు. హత్యలు అంటున్నారు ఆ ఇంట్లో హత్య జరిగింది. ఒక్కరిదే అయితే మీరు హత్యలు అని బహువచనంతో సంభోధిస్తున్నారు. అంటే ఒకటికన్నా ఇంకా ఎక్కువ హత్యలు

జమలాపూర్ బాబూరావు

జరిగాయని అర్ధం. అయినా ఈ హత్యల విషయం మీకెలా తెలుసండీ'' ప్రశ్నించింది జానకి అతనిపై అనుమానంతో.

అతను నోరుజారిన సంగతి తెలుసుకొని కంగారుగా ''అదే హత్య అనేది పోయి, హత్యలు అన్నాను.



అంతే అంతకు మించి ఏమీ తెలియదు'' అని చెప్పేసి బెడ్ రూంలోకి వెళ్ళి బెడ్‌పై వాలిపోయి సిగరెట్ వెలిగించి ఏదో ఆలోచిస్తూ జానకిని పిలిచాడు. మెడిసిన్ సంబంధించిన పుస్తకాన్ని చదువుతూ ఆమె భార్య పిలుపు వినగానే పుస్తకాన్ని ప్రక్కకు పెట్టేసి భర్త ఉన్న రూంలోకి వెళ్ళింది. ''జానకి నాకు మనసు ఏమి బాగుండడం లేదు. కొన్ని రోజులు ఎక్కడైనా విశ్రాంతి తీసుకొని రావాలనుంది'' చెప్పాడు. ఓ నిర్ణయానికి వచ్చినట్టు— సరేనండి మీ ఇష్టమే నా ఇష్టం. మీ సుఖమే నా సుఖం— రేపే కాశ్మీరుకు వెళ్దాం. ఓ పదిరోజుల వరకూ నా స్నేహితురాలైన డాక్టర్ ప్రభావతి గారికి 'డిస్పెన్సరీ బాధ్యత' చూడమని ఇప్పుడు ఫోన్‌చేసి చెప్పేస్తాను'' అంటూ చెప్పి కాశ్మీర్ ప్రయాణానికి కావల్సిన వస్తువులన్నీ సర్దడం ప్రారంభించింది.

★ ★ ★

రాజారావ్ జానకి ఫ్లైయిట్‌లో జమ్ము వరకు వెళ్ళి, జమ్ము నుండి కాశ్మీరుకు కారు బుక్ చేసుకుని బయలుదేరారు. కాశ్మీర్ దగ్గర పడుతున్న కొద్దీ, రాజారావ్‌లో ఆనందం ఎక్కువ అవుతుంది. పొడుగాటి చెట్ల మధ్య నుండి సూర్యకిరణాలు స్వాగతం పల్కుతున్నట్టుగా ఉన్న తీరును ప్రక్కనే ఉన్న తన భార్యకు చూపిస్తూ తాను ఎంతో హాయిగా ఫీలవుతున్నాడు. విశాలమైన అందమైన ప్రదేశం చల్లని వాతావరణం కష్టాలకు బాధలకు లోనై ఇక్కడికి వచ్చే వారికి విశ్రాంతి మందిరంలా ఉంది. కాశ్మీర్ సిటీ చేరి లాడ్జింగ్ రూమ్ తీసుకొనే సరికి రాత్రి 8 గం:లు దాటింది. ప్రయాణంలో అలసిన కారణంగా నిద్ర పట్టేసింది. రాజారావ్‌కి జానకికి.

★ ★ ★

తెల్లవారింది. పళ్ళుతోముతూ బాల్కనిలో నిలబడి మంచుతో కప్పుకొన్న ప్రాంతం, చల్లని గాలి, గిలిగింతలు పెట్టే చలి రకరకాల రంగుల పక్షులు మంచుమబ్బుల్లో రెపరెపలాడుతూ గగనంలో ఎగిరే పక్షులను చూస్తూ ఎంతో ఆనందంగా చూస్తూ అలానే నిలబడి ఉన్న రాజారావ్‌ని తన భార్య జానకి వచ్చి ''ఏంటండీ... మీ పళ్ళు తోమడం అయిందా! వెంటనే స్నానం చేసి రెడీ అవండీ. 'గుల్ మార్గ్'కి వెళ్ళడానికి కారు రెడీ అని డ్రైవర్ చెప్పాడు'' అంటూ స్నానం ముగించుకొని తెల్లని చీరకట్టి కురులలో నీళ్ళను తుడుచుకుంటూ అంటున్న జానకిని, జానకి కట్టిన తెల్లచీరలోని అందం వంపుసొంపులు చూసేసరికి పిచ్చెక్కిపోయి అమాంతం జానకిని వాటేసుకొన్నాడు. ''అబ్బ వదలండి నేను ఇప్పుడే స్నానం ముగించికొని ఫ్రెష్‌గా వస్తే మీరంతా పాడుచేశారు'' అంటూ మళ్ళీ బాత్ రూంలోకి వెళ్ళింది. అరగంటలో ముస్తాబయి ఇద్దరు బయలుదేరారు. గుల్ మార్గ్‌లోని స్కేటింగ్ మరియు గార్డెన్‌కి అందమైన పూలతోటలు కొద్దిదూరంలో మంచుగడ్డలు జానకిని మరియు రాజారావ్‌కి ఎంతో ఆకర్షితమయ్యాయి.

అలాగే మరుసటి రోజు గుల్‌మార్గ్‌లోని ఐస్ ప్రదేశం చూస్తున్నకొద్దీ ఇదేనేమో భూతల స్వర్గం అనిపించింది ఇద్దరికి.

అలాగే మరుసటి రోజు సన్‌మార్గ్ వెళ్ళారు. దారికి ఇరువైపుల ఉన్న ఐస్ ముక్కలతో ఇద్దరు సరదాగా ఒకరినొకరు కొట్టుకోసాగారు. వాళ్ళ ఆనందం ఇంతా అంతా కాదు. పెళ్ళయి 15 సం.లు అయినా ఇంతవరకూ ఇంత ఆనందం పొందలేదేమో అనిపించింది.



డింపుల్ కపాడియా

నా దృష్టిలో మాత్రం ఎవరైతే మూఢ విశ్వాసులు కారో వాళ్ళు నాస్తికులు తప్పకుండా అవుతారు. ఇకపోతే నేను దేముణ్ని నమ్ముతాను. రాజేష్ ఖన్నాతో నా పెళ్ళి జరగాలని నేను బొంబాయిలోని గిరిజాఘర్‌లో 9 బుధవారాలు అగరొత్తులు వెలిగించాను.

ఏన్‌మార్గ్‌లోని ఒక్కొక్క ప్రాంతం ఒక స్వర్గ మందిరంలా ఉంది. ఐస్ ముక్కలతో విసురుకోవ డమే కాకుండా రాజారావ్ ఆనందంతో జానకిని ఎత్తుకొని గిరగిరా తిప్పితే జానకి నవ్వుతూ "అబ్బ ఆపండి అయ్యో ఆపండి నాకు తల తిరుగుతుం దండి" అంటూ ఆనందంతో పరవశించిపోయేది. ఆ రోజు ఎంతో అలసిపోయారు. మార్కెటింగ్ చేయాలని అనుకున్నారు. కానీ అలసట కారణంగా రేపటికి వాయిదా వేసుకొని సిగరెట్ వెలిగించుకొని ఓ పెగ్ గొంతులోకి పోనిచ్చాడు. జానకిలోని వంపు సొంపులు చూస్తుంటే అతనికి మత్తెక్కిపోయింది. నీళ్ళు తేవడానికి వెళ్ళిన జానకిని వెనకాల నుండి వాటేసుకొని ఆమె వెనుక భాగాలను అదిమి మెడపై ముద్దు పెట్టుకున్నాడు. జానకి తన్మయత్వంతో ఉండిపోయిందే తప్ప, ఏమీ మాట్లాడలేదు. జాన కిని తనవైపు తిప్పుకొన్నాడు. కళ్ళు మూసుకొంది. అతడు సున్నితంగా ఆమె పెదువులను తన పెదాల తో పట్టుకొన్నాడు. ఇద్దరు కొద్ది క్షణాల వరకూ అదే స్థితిలో ఉండిపోయారు. మెత్తగా తగులుతున్న ఆమె శరీరం అతనిలో వేడి రగిల్చింది. రాజారావ్ ఆమె గుండెలకు తన ముఖాన్ని రుద్దుకున్నాడు. అతని చేతులు ఆమె వీపు వెనక్కు వెళ్ళాయి. ఇద్దరిలోనూ ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలు పెరిగాయి. అతను జానకిని బెడ్‌పై పడుకోబెట్టాడు. తన చేతులు జానకి చీర కుచ్చిళ్ళపై పడ్డాయి. అతని చేతులు చిలిపిగా ఏవేవో చిలిప పనులు చేస్తున్నాయి. ఆమె బొడ్డుచుట్టూ చూపుడు వేలుతో రాస్తూ బొడ్డుపై ముద్దుపెట్టు కోబోయాడు. అంతలోనే "ఏంటండి ఇంత చిలిపి తనం" అంటూ లేవబోయిన జానకిని గట్టిగా కౌగి లించుకొని ఆ రాత్రి ఎన్నో స్వర్గ సుఖాలను అందుకొ ని నిద్రలోకి జారుకున్నారు.

★ ★ ★

తెల్లవారింది. స్నానాదులు ముగించుకొని ఆ రోజు సిటీ అంతా తిరిగి కాశ్మీర్ వస్తువులన్నీ కొని సిటీలోని 'హౌస్ షిప్' ఎక్కి తిరిగారు. సిటీలోని గార్డెన్స్ అన్నీ తిరిగి ఫోటోలన్నీ వివిధ భంగిమల్లో దిగారు. నీళ్ళలో ఉన్న 'హౌస్ షిప్'లోనే సంసారాలు చేసేవాళ్ళను చూస్తే ఆశ్చర్యం వేసింది జానకికి. ఇద్దరు కలిసి భోజనానికి హోటల్‌కి వెళ్ళారు. భోజ నం చేసుకొని హోటల్ బయటకి వస్తుండగా ఓ వ్యక్తి "సాబ్ ఆప్‌కా కర్‌చీఫ్ బుల్ గయా సాబ్ లీజియే ఆప్‌కా" అంటూ అందించాడు చేతి రుమాలుని. రాజారావ్ "థాంక్ యు" అంటూ అందుకొని జేబులో పెట్టుకొని రూం చేరుకొన్నాడు.

రాజారావ్ బట్టలు మార్చి లుంగీ కట్టుకొని బెడ్‌పై వాలిపోయాడు. సిగరెట్ కాల్చాలని అన్పిం చింది. వెంటనే లేచి ప్యాంట్ జేబులో ఉంచిన సిగరెట్ ప్యాకెట్‌ని తీయబోతూ కర్‌చీఫ్‌లు రెండు కనిపించాయి. అతను ఆశ్చర్యపోయి ఏంటి ఈ చేతి రుమాలు రెండు ఉన్నాయేంటి అనుకుంటూ హో టల్‌లో పంజాబీ డ్రెస్ ధరించిన వ్యక్తి ఇచ్చిన చేతి రుమాలు గుర్తుకు తెచ్చుకొన్నాడు. తరువాత ఉలి క్కిపడ్డాడు. అదే గొంతు అదేమిటి "ఒరే నిన్ను చంపుతాను" అను అదే గొంతు భయంతో వణికి పోయాడు... ఆనందం అంధకారం అయిపోయిం దతనికి.

ఈ విషయాలన్నీ జానకికి చెప్పాలనుకున్నాడు. కాని ఎందుకో చెప్పలేకపోయాడు.

"జానకి మనం ఇంటికి వెంటనే వెళ్ళిపోవాలి. అక్కడ మన ఫ్యాక్టరీ విషయాలు చూసుకొని అమె రికాకు వెళ్ళాలి. అక్కడ మనం ఆర్డర్ ఇచ్చిన మెషీ న్స్ రెడీ అయ్యాయట. వెంటనే తీసుకురావాలి. అక్కడ ముఖ్యవిషయాలు మాట్లాడాలి కూడా. అందుకే మనం రేపు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి" అంటూ సిగరెట్ వెలిగించాడు. ఏదో ఆలోచిస్తు న్నాడు.

అతనిలోని మార్పును గమనించిన జానకి ఆశ్చ ర్యంగా "ఏంటండి ఉన్నట్లుండి ఇలా మారిపోయా రేంటి. అసలు ఏం జరిగిందో చెప్పండి మనం ఇంకా

చిన ఆ వ్యక్తి కాబోలు— చంపడానికి వచ్చాడు. రాజారావ్ భయంతో వణికిపోతున్నాడు. తలుపు చప్పుడు భరించలేక ఏవండి? ఎవ్వరో అలా తలుపు చప్పుడు చేస్తుంటే అలా ఉన్నారేం. వెళ్ళి తలుపు తెరవండి— ఎవరొచ్చారో చూడండి" రాజారావ్ భార్య అంది. అతను ధైర్యాన్ని కూడ బెట్టుకుని ఒక్కొక్క అడుగు ప్రాణ గండంగా భావిస్తూ తలు పు తెరచి చూసే సరికి తన ఫ్యాక్టరీలో పనిచేసే ఆ వ్యక్తిని చూసే సరికి ప్రాణమొచ్చింది. "ఏంటయ్యా ఇంతరాత్రి ఎందుకొచ్చావు" అని గర్జించాడు. "అది కాదండి మనం అడిగిన మెషీన్స్ రెడీ అయ్యాయని పేమెంట్ వెంటనే చేయమని వచ్చేనెలలో అమె రికాకు వచ్చి మెషిన్స్ తీసుకెళ్ళమని లెటరు వచ్చిం దండి" అని చెప్పాడు. రాజారావ్ ఆ లెటర్‌ని అందుకొని అతన్ని పంపించేశాడు.

రాజారావ్ హాయిగా శ్వాస పీల్చుకొని నిద్రలోకి జారిపోయాడు. ఉదయం లేచేసరికి ఆ ఇంటి ముం దు పోలీసుల కాపలా, ఇంట్లో ఏదో తనఖీ చేస్తున్నట్లు కనిపించింది. రాజారావ్ అంతా గమనించి ఏమన లేక తెలియనట్లుగా ఉండిపోయి తన ఫ్యాక్టరీకి వెళ్ళి పోయాడు. ఫ్యాక్టరీలో పనిచేసే వాళ్ళందరు రాజా రావ్‌కి వినయంగా నమస్కరించారు. అతనంటే భయం భక్తి అతను కూడా వర్కర్స్‌ని వర్కర్‌లాగా చూసేవాడు కాదు. వాళ్ళలో ఒకతనుగా వాళ్ళ కష్టసుఖాలు చూసేవాడు. అందుకే రాజారావ్ అం టే అంత భక్తి వాళ్ళలో.

రాజారావ్ తన క్యాబిన్‌లో ఫ్యాక్టరీకి సంబంధిం చిన విషయాలు శ్రద్ధగా చూస్తున్నాడు. అంతలోనే ఫోన్ మ్రోగింది. రిసీవర్ ఎత్తి రాజారావ్ స్పీకింగ్ హియర్. మీ ఫ్యాక్టరీలో బాంబు పెట్టాం. ఓ పదిహే ను నిమిషాల్లో పేలిపోతుంది. ఇక మీ పని ఫినిష్. "హ్హా హ్హా హ్హా" అవతలి గొంతు వినగానే రాజారావ్‌కి మతిపోయినట్లనిపించింది. అదే గొంతు అదే మాట ఫోనులో చంపుదామని బెదిరించిన ఆ గొంతే ఈ గొంతు.

రాజారావ్ భయంతో వణికిపోయి వెంటనే పోలీ సులకు ఫోన్ చేశాడు. పోలీసులు ఆలస్యం చేయ కుండా వెంటనే రంగంలోకి దిగి ఫ్యాక్టరీని అంతా తనిఖీ చేశారు. కానీ ఎక్కడా బాంబు ఉన్నట్లు కనిపించలేదు. "బాంబు లేదు ఏమీ లేదు. మీకు ఎవరో బయపెట్టేందుకు ఈ నాటకం ఆడి ఉం టారు. "యూ డోంట్ వర్రీ" అంటూ ధైర్యం చెప్పి ఇన్స్‌పెక్టర్ వెళ్ళిపోయాడు.

రాజారావ్‌కి పిచ్చెక్కిపోయినట్టుగా ఉంది. ఫోన్ లో బెదిరించిన వ్యక్తి కాబోలు నన్ను వెంటాడు తుంది. పోలీసులకు ఈ విషయం చెప్పాలనుకున్నా ఈ హత్య నాపై మోపితే 'నో... నో... ఐ కాంట్ సే ఎనీథింగ్' తనలో తాను అనుకొని ఇంటి

## భలే చాన్సులు!



రాజకీయంలో ఓడిపోయిన శత్రుఘ్న సిన్హాకే సినిమాల్లో భలే చాన్సులు వస్తున్నాయట! తను సినిమాల్లో మళ్ళీ నటిస్తాను అని ప్రకటించాక నిర్మాతలు, దర్శకులు లైన్లో శత్రుఘ్న సిన్హా ఇంటి ముందు నిలుచున్నారట! ఎన్నో సినిమా నిర్మాతలను త్రోసిపుచ్చాక ఎనిమిది సినిమాల్లో నటించడానికి అగ్రిమెంట్లపై 'సైన్' చేశాడట! ఇప్పటికీ ప్రతిరోజూ రెండు సినిమాల ఆఫర్లను నిరాకరిస్తున్నాడట!

కొచ్చేశాడు.

వారం రోజులు గడపాలని నిర్ణయించాం కానీ ఇంతలోనే అంత మార్పా?'' అందామె.

''జానకి నన్ను ఏం అడగొద్దు ప్లీజ్'' అంటూ అక్కడి నుండి లేచి బయటకు వచ్చాడు. జానకికి మాత్రం అతనిపై అనుమానం కల్గింది. అతని ప్రవర్తన అంతా అయోమయంగా ఉందామెకు. అతని ప్రకారమే ఇంటి ప్రయాణం ఒప్పుకుంది.

★ ★ ★

ఫోన్ మ్రోగింది— రిసీవర్ ఎత్తి ''రాజారావ్ స్పీకింగ్ హియర్'' చెప్పాడు. నేను బాబు & బాబు కంపెనీ నుండి మాట్లాడుతున్నాను. ఎప్పుడు వచ్చారు సారు కాశ్మీర్ నుండి ''అవతలి గొంతు అడిగింది'' నిన్న సాయంత్రం వచ్చాను. ఏంటి మీ సరుకు చేరిపోయిందా అడిగాడు. చేరిపోయింది అందుకే ఫోన్ చేశాను అంటూ ఫోన్ పెట్టేశాడు. రాజారావ్ కూడా ఫోన్ పెట్టేశాడు. ఎవరో అతని ముందు నిలబడడం చూసి ''ఎవరు నువ్వు ఏం కావాలి అని అడిగాడు. మీ ఫ్యాక్టరీలో ఏదైనా ఉద్యోగం ఇప్పించండి సార్'' రెండు చేతులు కట్టుకొని వినయంగా అడిగాడు. ''ఓ సారి రేపు కనిపించు'' అంటూ ఆఫీస్ క్యాబిన్‌లో నుండి లేచి కారులో ఇంటికి వస్తుండగా ఉద్యోగానికి వచ్చిన వ్యక్తి యొక్క కంఠాన్ని గుర్తు చేసుకొని అదిరిపోయాడు. వెంటనే అమెరికాకు వెళ్ళడానికి సిద్ధమయ్యాడు— ఈ వేధింపుల గురి నుండి తప్పుకోవాలి.

రాజారావ్ అమెరికాకు వెళ్ళి వారం రోజులైంది. అతను హాయిగా కాలం గడుపుతున్నాడు. తనకు కావాల్సిన మెషీన్స్‌ని స్టీమ్‌లో ఇండియాకు పంపించాడు. అతను అమెరికాలో కాపిటల్ అయిన 'వాషింగ్టన్'లో కూడా అంతా తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నాడు. ఓ రోజు రాజారావ్‌కి రాత్రంత నిద్రపట్టలేదు. ఏదో తెలియరాని ఆవేదన పీడిస్తుందతనికి. ఎలాగో తెల్లవారింది. పేపర్ చదివేసరికి అతనికి తలపై డైనమైట్ పెట్టి పేల్చినట్లయింది. నమ్మరాని నిజం విన కూడని వార్త పిచ్చెక్కిపోయేలా పేపర్ హెడ్డింగ్‌లో ''పేరు ప్రఖ్యాతులు గల వ్యక్తిని హతమార్చిన జానకి అనే స్త్రీపై కోర్టులో ఈ నెల 12న విచారణ'' అని జానకి ఫోటోతో సహా న్యూస్ పేపర్‌లో ప్రకటించిన వార్తను చూసి ఉండలేక ఇండియాకు వచ్చాడు.

★ ★ ★

రాజారావ్ ఉండలేక కారు తీసుకొని కోర్టుకు సరాసరి వచ్చాడు. కోర్టు ఆవరణలో దాదాపు 10 వేల మంది స్త్రీలు. తీర్పుకోసం ఉత్కంఠతతో ఎదురు చూస్తూ ఉన్నారు. కోర్టు ప్యూన్ హాల్లోకి వచ్చి ''సైలెన్స్ ప్లీజ్'' అని అరిచాడు. జడ్జ్ తన స్థానానికి వచ్చేసరికి హాల్లో ఉన్న లాయర్స్ మరియు గ్యాలరీలో ఉన్న ప్రజలు అందరూ గౌరవ సూచకంగా లేచి నిలుచున్నారు. జడ్జ్ తన కుర్చీలో కూర్చోగానే అందరు కూర్చున్నారు. జానకి మొహం క్రిందకు వేసుకుని నిలబడింది. బోన్‌లో విచారణ ప్రారంభమయింది. లాయర్ వచ్చి జానకిని ఏవో ప్రశ్నలు వేశాడు. జానకి మాత్రం దేనికి జవాబు చెప్పలేదు. లాయర్ సాక్షిని పిలువడానికి జడ్జ్ వద్ద అనుమతి పొందాడు. సాక్షి వచ్చి బోన్‌లో చేతులు కట్టుకొని నిలబడ్డ పక్కింట్లో పనిచేసే భీమయ్యని చూసేసరకి మతిపోయింది రాజారావ్‌కి.

లాయర్ సాక్షి అయిన భీమయ్య వద్దకు వచ్చి జరిగిన విషయం ఏంటో వివరంగా చెప్పమని కోరాడు.

జరిగిన కథంతా చెప్పడం ప్రారంభించాడు— నాగరాజు ఓ పెద్ద కాంట్రాక్టర్. ధనవంతుడు కూడా, మహా పాపి. మా తండ్రి చేసిన అప్పులకి నేను నా భార్య అతని వద్ద అప్పుతీరే వరకూ వారి వద్ద పనిచేస్తూ బ్రతకాలి. మా పేద బ్రతుకులకు అది తప్పు లేదు. నన్ను నా భార్యను బయపెట్టి నా భార్యను లొంగదీసుకొనేవాడు. నా బలహీనత అతనికి శక్తినిచ్చింది. నా భార్య బోరుమని ఏడ్చేది నేను కుమిలి కుమిలి ఏడ్చేవాణ్ణి. ఓ రోజు నాగరాజు బాగా త్రాగి వచ్చి నా భార్యని బలవంతంగా బట్టలు విప్పి పశువులా ప్రవర్తించాడు. ఆ అవమానం భరించలేక నా భార్య ఆత్మహత్య చేసుకుంది. నాలో కసి, పగ ఎక్కువైంది. కాని నేను ఏమిచేయలేని అసమర్థుడనయ్యాను. అవకాశం కోసం ఎదురుచూస్తూ ఆ ఇంట్లోనే పడి ఉన్నాను. రాజారావ్‌కి అంత అయోమయంగా ఉంది. అసలు ఈ హత్యలకు భీమయ్య చెప్పడానికి సంబంధమేమిటో తోచడం లేదు. కేసు రేపటికి వాయిదా వేసి వెళ్ళిపోయాడు జడ్జ్.

రాజారావ్ ఇంటికి వచ్చాడు. సిగరెట్టు వెలిగించి ఆలోచించసాగాడు. ''అసలు ఈ హత్యలు ఎందుకు చెయ్యాల్సి వచ్చింది. ఈ స్థితికి రావడానికి కారణం ఎవ్వరు? కాని జానకి నాతో ఒక్కసారైనా ఈ విషయం ఎత్తలేదు.'' అంతుచిక్కని ప్రశ్నలతో సతమతం అవుతున్నాడు. అతడు గ్లాస్‌లో విస్కీపోసి ఓ పెగ్ గొంతులో పోసుకొని తన భార్య చేసినదానికి తాను ఎంతో కుమిలిపోయాడు. ఓ రోజు నేను హత్యలంటే, హత్యలు కాదు హత్యే అని ఏకవచనంతో నన్ను నిలదీసింది. ఆ మాటలు గుర్తు చేసుకొని తనకుతాను విసుక్కున్నాడు. పేరు ప్రతిష్టలు గల నేను నా పరువు ఏం కావాలి అని బాధపడ్డాడు. ఆ రోజు రాత్రి నిద్రపట్ట లేదు అతనికి.

★ ★ ★

కోర్టు ఆవరణలో కారు ఆపి గబగబ కోర్టు హాల్లోకి వెళ్ళిపోయాడు తలవంచుకొని. సాక్షి భీమయ్య చేతులు కట్టుకొని బోనులో నిలబడి చెప్పడం ప్రారంభించాడు. మా పక్కింట్లో ఉన్న జానకమ్మ ఓ దేవత. ఆ దేవతను ఈ క్రూరమృగం వెంటాడసాగాడు. ఓ రోజు వంట్లో బాగుండలేదని డాక్టర్ జానకమ్మను తీసుకురమ్మన్నాడు. నేను వెనక ముందు ఆలోచించక జానకమ్మను తీసుకొచ్చాను. నన్ను ఏదో పనిమీద పంపించాడు. నేను 10 నిముషాలలో ఆ పని ముగించుకొని వచ్చేసరికి జానకమ్మను వివస్త్రను చేసి పశువులా ప్రవర్తించసాగాడు. నేను వెంటనే ఆ అమ్మగార్ని కాపాడి అక్కడి నుండి పంపించేశాను. ఈ అవమానం జానకమ్మ గారు భరించలేక ఈ పశువు బ్రతికుంటే ఇంకా ఎందరో అభాగ్యులు బలికాక తప్పదు. అందుకే ఈ మృగాన్ని చంపాలని జానకమ్మ గారు నేను ఓ ప్లాన్ వేశాము.

అప్పటికప్పుడే మేమనుకున్న ప్రకారం 15 ఆగస్ట్ రోజు హత్య జరిగిపోవాలి. హత్య జరిగిన వెంటనే ఆ శవాన్ని ఆ ఇంట్లో నుండి తీసివేయడానికి అర్జున్ వద్దకు వచ్చే ముగ్గురిని మాట్లాడాను. ఆ ముగ్గురు నాగరాజు చేతిలో మోసపోయి చనిపోయేవాళ్ళే కాని



**మ్యాచింగ్**

భర్త: ఏయ్ రంజితా అన్నం కూడా ఎర్రగా వుంది ఏం?

రంజితా: ఓ మరిచాను. ఎర్రచీర, ఎర్రజాకెట్, ఎర్రగాజులు వేసుకొన్నాను. అందుకని మ్యాచింగ్ వంట వేశాను.

— బిలకంటి రత్నబాబూరావు, మల్దకల్.

వాళ్ళందర్నీ నేనే ఏదో విధంగా రక్షించాను. అందుకే నాగరాజు అంటే వాళ్ళకు పడేది కాదు. నే చెప్పిన పనికి వాళ్ళు వెంటనే ఒప్పుకున్నారు.

జానకమ్మ గారు ఎప్పుడు పూజచేసినా ఇంటి తలుపులు వేసుకొని భక్తితో తన పూజా కార్యక్రమాలు ముగించుకొనేది. అదే విధంగా ఆ రోజు కూడా తలుపు వేసింది. అయ్యగారు మామూలే అనుకున్నాడు. అమ్మగారు పూజగది చివర్లో ఉన్న కిటికీ గుండా దిగి నాగరాజు గదిలోకి వచ్చింది. అతను బాగా త్రాగి ఉన్నాడు. 'భీమయ్యా... భీమయ్యా' అని పిలిచేసరికి అతను అమ్మగార్ని చూసేసరికి మళ్ళీ పశువులా ప్రవర్తించసాగాడు. నేను వెంటనే వెళ్ళి నాగరాజుని క్రిందపడవేశాను. అమ్మగారు డ్రాలో ఉన్న రివాల్వర్‌తో తనకు ఇష్టం వచ్చినట్లుగా కసితీరా కాల్చేసింది. రక్తపు మడుగుల్లో గిలగిల తన్నుకొని చనిపోయాడు. ఆ శవాన్ని అమ్మగారు నేను కలిసి బాత్రూంలో ఉన్న కిటికీ గుండా క్రిందికి తోసివేసి, జానకిని పంపించి వేశాను.

రాజారావ్ గారు ఇంట్లోకి రావడం గమనించాను. నాగరాజు ఇంట్లో రెండు ఫోన్లు ఉన్నాయి. కాబట్టి వెంటనే రాజారావ్ గార్ని పంపించాలంటే ఫోన్‌లో భయపెట్టాలని నాకు తోచింది. నేను వెంటనే ఫోన్ చేసి ''అయిదు హత్యలు చేసినట్టు'' ఫోన్ చేశాను. వెంటనే రాజారావ్ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. నా మనుషులు వచ్చి నాగరాజు శవాన్ని తీసుకెళ్ళారు. మళ్ళీ వచ్చి లైట్లన్ని ఆర్పేసి గదిలో పడ్డ రక్తాన్ని తుడిచివేశాము.''

ఈ హత్య సంగతి రాజారావ్ గారికి తెలియకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో అతన్ని ఏదో విధంగా భయపెట్టేస్తున్నాను. అదే విధంగా భార్యాభర్తలు కాశ్మీరుకు వెళ్తే ఏదోవిధంగా రాజారావ్‌కి తెలియకుండా నేను కూడా కాశ్మీరుకు వెళ్ళాను. అక్కడ కూడా అతన్ని ఏదో విధంగా అనుమానించేలా చేశాను. కాశ్మీరు నుండి వచ్చిన తర్వాత పోలీసులు మళ్ళీ నన్ను అరెస్టు చేసి ఇంటరాగేట్ చేశారు. అక్కడ నేను జరిగిన విషయం కోర్టులో చెబుతాను అని ఒప్పుకున్నాను. ''అంటే దీన స్థితిలో బోన్‌లో నిలబడ్డ జానకిని చూసి కళ్ళనిండా నీళ్ళు తెచ్చుకొని'' సార్ ఈ హత్యలో నాకు భాగం ఉంది నన్ను కూడా శిక్షించండి'' అంటూ భావురుమన్నాడు. ●

# అద్భుత ప్రపంచం

## వింత ప్రకటన

ప్రకటనలు రకరకాలు. వ్యాపార ప్రకటనలు, వివాహ ప్రకటనలు, అమ్మకాల ప్రకటనలు, కిడ్నీలాంటి శరీర భాగాలు కావాలనే ప్రకటనలు. కానీ నైగన్, బోర్క్ ప్రంతానికి సంబంధించి వెలువడిన ప్రకటన చాలా మందిని ఆశ్చర్య పరిచింది.


నైగన్, బోర్క్‌ల మధ్యదూరం దరిదాపు రెండువందల కిలోమీటర్లు. న్యూ సౌత్ వేల్స్‌కి చెందిన యీ ప్రాంతం మంచి వేడిప్రాంతం. ఈ దారిన కారులో గంటకి వంద కిలోమీటర్ల దూరం ప్రయాణం జరిపినా కనీసం రెండు గంటలు పడుతుంది. పైగా దారిలో ఎక్కడా ఆగకుండా అంతదూరం ప్రయాణం చెయ్యటం, ఆ వేడి భరించటం నరకప్రాయం.

మొత్తం రెండు వందల కిలోమీటర్ల దారిలో ఒక పబ్ ఉండేది. ప్రయాణీకులు సేదతీరే వారు. ఆ పబ్ ఎప్పట్నించో అక్కడ ఉండటం వల్ల దానిని నడిపే పీటర్ వ్యాపార దృక్పథాన్ని పక్కన పెట్టి ఒక అలవాటుగా నడుపుతూ వచ్చాడు. అనుకోకుండా తటస్థించిన అగ్ని ప్రమాదంలో ఆ పబ్ పూర్తిగా ధ్వంసం అయింది. పీటర్ పిల్లలు ఆ పబ్‌ని పునర్ నిర్మించటానికి సుముఖంగా లేరు. పీటర్‌కి శక్తి లేదు.

అంతేకాక ఆ పబ్ లైసెన్స్‌ని సిటీకి బదిలీ చేయిస్తే లాభం. పీటర్ పిల్లలు ఆ కార్యక్రమంలో పడ్డారు.

ఆ పబ్ వుండేనే ఆ దారిన ప్రయాణం అంతంత మాత్రం. అలాంటి ఆలోచనే భయంకరమనిపించింది చాలా మందికి అలా అనిపించిన వారిలో విలియమ్స్ ఒకడు. ఆ ప్రాంతానికి చెందిన విలియమ్స్ ధనవంతుడు.

లైసెన్స్ బదిలీకాకుండా పీటర్ పిల్లలతో మాట్లాడి వారికి రావలసిన డబ్బు యిచ్చి ఆ పబ్ లైసెన్స్ పీటర్‌కి అప్పచెప్పాడు. అంతే కాదు. ఆ పబ్‌లో వుండే పీటర్‌కి సహాయంగా ఆడగానీ, మగగానీ ఎవరైనా పని చెయ్యటానికి ముందుకు వస్తే వెయ్యి డాలర్ల జీతం యిస్తానని పత్రికా ముఖంగా ప్రకటన యిచ్చాడు! అసలే అమ్మకాలు అంతగా




వుండని ఆ ప్రాంతంలో, లైసెన్స్ తప్ప బిల్డింగ్ కూడా లేని ఆ పబ్‌లో పనిచేస్తే, సిటీలో కూడా లభించనంత జీతం వస్తోందంటే చాలామందికి ఆశ్చర్యం కలిగింది. రకరకాల ఆశలూ పుట్టాయి. ప్రకటనకి జవాబుగా చాలా అప్లికేషన్స్ వచ్చాయి. అందులో పడుచుపిల్లలే ఎక్కువమంది ఉండటం మరీ ఆశ్చర్యం. ఆ అప్లికేషన్స్‌ని పరిశీలిస్తూ విలియమ్స్, పీటర్ దగ్గర స్నేహితులయ్యారు. వీరి స్నేహం ఆ దారి ప్రయాణీకుల దాహాన్ని తృప్తి పరుస్తుందని అందరూ ఆశగా ఎదురు చూస్తున్నారు. గొప్ప ధనవంతుడు విలియమ్స్ తలుచుకుంటే ఒకటేమిటి పది రకాల హోటల్స్ వెలిగే అవకాశం వుంది. ఎందుకో చేసిన ప్రకటన మరెందుకో అన్నట్టు మారింది పరిస్థితి.

రావు